


నవభూమి
హైదరాబాద్
14 జూన్ ,2025 శనివారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి
- ప్రతి పాఠశాలలో నిర్ధిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి
- విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 13:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని... ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్ధిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.







# లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్.!
- న్యాయమూర్తి, మీడియా సమక్షంలో
- లై డిటెక్టర్ పరీక్షలో పాల్గొందాం..
- వచ్చే ధైర్యం రేవంత్‌కు ఉందా?'



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** ఫార్ములా–ఈ రేస్ కేసులో తెలంగాణ ఏసీబీ నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫార్ములా–ఈ కేసులో సోమవారం ఉదయం 10 గంటలకు 'దర్యాప్తు'కు హాజరవుతానన్నారు. రూ.44 కోట్లు బ్యాంకు నుంచి బ్యాంకుకు బదిలీ చేయబడ్డాయని, చట్టాన్ని గౌరవించే పౌరుడిగా తాను విచారణకు హాజరవుతానని కేటీఆర్ అన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తానని చెప్పారు.

'నేను నగదు బ్యాగులతో దొరకిన దొంగను కాదు. నాతోపాటు న్యాయమూర్తి, మీడియా సమక్షంలో 'లై డిటెక్టర్' పరీక్షలో పాల్గొనే ధైర్యం రేవంత్‌కు ఉందా?' అంటూ సవాల్ విసిరారు కేటీఆర్. పదేపదే విచారణలతో ప్రజాధనం ఎందుకు వృథా చేస్తారంటూ తన సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో ప్రశ్నించారు. కాగా, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న (సోమవారం) ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

కాగా.. ఫార్ములా–ఈ రేస్ కేసుకు సంబంధించి గతంలో ఒకసారి ఏసీబీ, ఈడీ ఎదుట కేటీఆర్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. జనవరి 6న లాయర్లతో కలిసి ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్‌ను అధికారులు అనుమతించకపోవడం తిరిగి వెళ్లిపోయారు. తిరిగి మరోసారి జనవరి 8న ఏసీబీ విచారణ హాజరయ్యారు. దీంతో దాదాపు 7 గంటల పాటు ఆయనను ఏసీబీ విచారించింది. జనవరి 9న మరోసారి విచారణకు పిలవగా.. కేటీఆర్ సమయం కోరారు. ఇంకా ఈ కేసులో మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ విచారించింది.

కేసీఆర్ సర్కార్ హయాలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా–ఈ రేస్ నిర్వహించారు. అయితే ఇందులో రూ.55 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురు పేర్లను ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది ఏసీబీ. ఆ తరువాత జనవరిలో ముగ్గురిని వివిధ తేదీల్లో విచారించిన ఏసీబీ.. ఫార్ములా–ఈ రేస్ కేసుకు సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించింది. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉంటుందనీ ఏసీబీ చెప్పింది. అలాగే గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్ కుమార్‌కు కూడా ప్రశ్నించింది. అయితే వీరి ముగ్గురిని విచారించి మూడు నెలలు గడిచిపోయింది. తాజాగా కేటీఆర్‌ను రెండోసారి విచారించాలని ఏసీబీ నిర్ణయించింది.

## అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా

2

# ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ కాలనీలోని శ్రీ సీతారామసంజీవనిఅంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని ప్రతిష్టించి నేటితో మండలం 41 రోజులు పూర్తవుతున్నసందర్భంగా నిర్వహించిన అభిషేక, హోమ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై అంజనీపుత్ర హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంజనీ సుతుడు అయినా ఆంజనేయుడు లక్ష్మణుడిని కాపాడేందుకు సంజీవని తీసుకొచ్చాడని, అంతటి పరాక్రమవంతుడైన ఆంజనేయుడు తిరిగి జయభేరి నందు సంజీవని ఆంజనేయుడిగా ప్రతిష్టించబడ్డాడని, స్వామివారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వాసుదేవా రెడ్డి, జీవన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాగా రెడ్డి, మన్మోహన్ పాండే, సుభాష్, సీతారామరాజు, పిఎస్ఎన్ రాజు, శేఖర్ రెడ్డి, గిరి, శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు -అభివృద్ధికి మలుపు

## కళాకారులు బృందం తడి పొడి చెత్తపై పాటలు రూపంతో అవగాహన

**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , గండి మైసమ్మ చౌరస్తా వద్ద కళా జాతర కార్యక్రమంను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల బృందం , తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం పాటల రూపంలో వినిపించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్, పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిపైన పాటల రూపంలో కళాకారులు అందరికీ వివరించినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్ ,వార్డ్ఆఫీసర్లు మెప్మామహిళగ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





## సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాలను

# నిరుపేదలు సద్వినియోగపర్చుకోవాలి



**కుత్బుల్లాపూర్ - జూన్13:(నవభూమిప్రతినిధి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లోని ప్రవేశాలను నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట శామీర్ పేట కాలేజి 2025-26 సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలనుసద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.మా కళాశాలలో బిఎస్సీ- బిజెడ్సీ, ఎంజెడ్సీ, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్, బి.కాం కంప్యూటర్స్, బిఏ కోర్సులలోసీట్లుకలవని,ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు. ఈనెల 23/06/2025 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా, ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తుచేసుకోవాలనితెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత సమాచారం కోసం 9640373202, 8309042565, 9666762726, 6301211683 నంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.

# చెత్తను నిర్మాలిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం



**కుత్బుల్లాపూర్ -జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** చెత్తను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం..ఒక మార్పు అభివృద్ధికి మలుపు. ప్రజల్లో అవగాహన ర్యాలీ. ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, పలు డివిజన్ లలో అవగాహన ర్యాలీలుస్థానికులతో కలిసి, మున్సిపల్ అధికారులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం విజయవంతంగాసాగుతుంది.వందరోజులుగా సాగే ఈకార్యక్రమంలో శుక్రవారం ఉదయం కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీ లో వీధి వీధినా ర్యాలీ నిర్వహించారు.చెత్తను తగ్గించు పర్యావరణాన్ని కాపాడు.వ్యర్థాలు లేకుండా జీవిద్దాం.ప్రతిఒక్కరు చెత్తను తగ్గించడంలోపాల్గొనండి.చెత్తనిర్మూలనమంచిభవిష్యత్తుదారితిస్తుంది.వ్యర్థాలను రీ సైకిల్చేద్దాం.పర్యావరణమ్ మనసొంతం - దానినికాపాడుకుందాం. వంటి నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం అధికారులు ఒక మార్పు అభివృద్ధికి మలుపు అంశం గురించి స్థానికులకు వివరించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి, వాటిని ఎలా వేరు చేయాలో వివరించారు. కార్యక్రమంముగిసేలోపు మూడువిధాలుగా చెత్తనుసేకరించడం కోసం ప్రతి ఇంటికి మూడు రంగులు గల మూడు బుట్టల చొప్పున అందించనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రతి ఇంటి ఆవరణలో విధిగా మొక్కలు నాటాలన్నారు. పరిసరాలనుపరిశుభ్రంగాఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, ఉపాధ్యక్షుడు ముక్క దేవేందర్ గుప్తా ,సభ్యులు జీతయ్య, సుధాకర్ రెడ్డి, రమేష్, అబీబ్, పెంటయ్య, గురవయ్య, వెంకట్, మాధవ్, అధికారులు జయరాజు, హేమలత శ్రీకాంత్, రాజు యాదవ్ కార్మికులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగం



**కుత్బుల్లాపూర్ - జూన్ 13: (నవభూమి ప్రతినిధి)** మనబడి సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం చక్కటి కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుబి. శివకుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తినగర్పాఠశాలలోనిర్వహించారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాల ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి చేరడం జరిగింది .అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగ వాణి ,రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున విద్యార్థులుకు త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట్ బోర్ వెల్ స్కూల్ షెడ్ గురించి పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డి కి కరస్పాండెంట్ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించి వల కోరిక మేరకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన స్నేహ మిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు



**ఉప్పల్ -నవభూమి:** సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గత 17 సంవత్సరాల నుండి ప్రవేటు ట్రాన్స్పోర్ట్ ఆటో మరియు వ్యాన్లు నడుపుతున్నాము అని ఈ సంవత్సరం నుండి బస్సులలో వ్యాన్లలో పిల్లలను ఆటో మరియు వ్యాన్ లో ఎక్కవద్దు అని మా బస్సు లోనే రావాలి అని స్కూల్ యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారు అని మాకు బ్రతకడానికి వేరే దారి లేదు అని వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,ఆటో వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ కర్మన్ ఘాట్ పునః ప్రారంభం: చిన్నారుల కేరింతలతో సందడి





**హైదరాబాద్ జూన్ 13 నవభూమి**

వేసవి సెలవులు పూర్తి చేసుకుని పాఠశాలకు తిరిగి వచ్చినటువంటి చిన్నారులు. తమ స్నేహితులని పాఠశాలను టీచర్లను చూస్తూ ఆటపాటల్లో మునిగే తేలి ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. రెండు నెలలు సెలవులను పూర్తి చేసుకొని తిరిగి పాఠశాలకు వచ్చిన చిన్నారులను చూడగానే టీచర్లకు చాలా సంతోషంగా అనిపించింది చిన్నపిల్లలు సాక్షాత్తు భగవంతుడితో సమానంగా భావిస్తారు అటువంటి పిల్లలకు తల్లి తర్వాత ఆప్యాయతగా దగ్గరగా తీసుకొని కథలు చెబుతూ పాటలు పాడిస్తూ ఆడిస్తూ విద్యను బోధించేది టీచర్లే అందువలన పిల్లలకు మాకు చాలా దగ్గర అనుబంధం ఉందని రెండు నెలల తర్వాత పిల్లలు చూస్తే చాలా ఆనందమేస్తుంది అని టీచర్లు తెలిపారు. పాఠశాలలోకి ప్రవేశించగానే చిన్నారులు పుస్తకాలు పక్కన పెట్టి ఆటపాటలు ఆడుకున్నారో అమ్మమ్మ తాతయ్య చెప్పిన కథలు చెప్పుకుంటూ కేరింతలు కొడుతున్నారు. చిన్న వయసులో పిల్లల్ని ఆడిస్తూ పాడిస్తూ వారి మనసులకు దగ్గర అయినప్పుడు వారికి విద్యను బోధించడం చాలా సులభతరం అవుతుందని అందుకు ప్లే స్కూల్ సిస్టం అనేది చాలా బాగా పనిచేస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య తెలిపారు. టీచర్లు తమ పిల్లల కోసం రంగురంగుల బెలూన్లు తయారు చసి చిన్నారులకు స్వాగతం పలికారు.





# అక్రిడేషన్ పాలసీకి ఇంత జాప్యమా

- వెంటనే ప్రకటించి అర్హులందరికీ వెంటనే కార్డులివ్వాలి
- డబ్ల్యుజేఐ జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్
- జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం
- పాత చట్టాలను సవరించాలని డిమాండ్



**హైదరాబాద్ జూన్ 13 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విధి విధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన అందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజేఐ) జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలపై ప్రధాని మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటేనే సమాజంలో వారిపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. వారు దేశహితం కోసమే పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నా సామాజిక అంశాల్లో జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో ఐక్యత లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో వెనకబడి జర్నలిస్టులు వెనకబడి ఉన్నారని, దేశమంతా ఇదే స్థితి ఉందన్నారు. వారి పక్షాన పోరాడేందుకే వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుజేఐ) ఆవిష్కరించిందన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్ కు అనుబంధంగా పని చేస్తున్నామని, త్వరలో నేపాల్ కు కూడా విస్తరించబోతున్నట్లు వెల్లడించారు. నేడు విద్యా సదస్సు, పాత్రికేయులకు పురస్కారాలు జాతీయ విద్యావిధానం - 2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యుజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు డబ్ల్యుజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్ఠులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డబ్ల్యుజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీఅధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసిన మాలమహానాడు

# జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి



**కుత్బుల్లాపూర్- జూన్ 13 : (నవభూమి ప్రతినిధి)**పేద వర్గాలకు, కాకా బాటలో నడుస్తున్న వివేక్‌కు మంత్రి పదవి రావడంపై రాష్ట్ర వ్యాప్తంగాహర్షాతిరేకాలువ్యక్తమవుతున్నాయని తాళ్లపల్లి రవి తెలిపారు. శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సమాజ సేవకుడు, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సెక్రటరీ జనరల్ డాక్టర్ బోల్లమల్ల నర్సింగ్ రావు ఇటీవల మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మాల ముద్దు బిడ్డ గడ్డం వివేక్ ను కలిశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట స్వామిని గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలోచోటుసంపాదించిన మాల జాతి ముద్దు బిడ్డ, తెలంగాణ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటు కోసం పదవి త్యాగం చేసిన త్యాగశీలీ అని కొనియాడారు. తండ్రి కాకా వెంకట స్వామి అడుగు జాడల్లో ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందు ఉండే వివేక్ వెంకట స్వామి సేవలను గుర్తించి మంత్రిగా పదవీ బాధ్యతలు అప్పగించిన రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం, ఎం.కాంతయ్య, సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ళ ధనమ్మ, సామాజికవేత్త డా.రాజు వడాల భాస్కర్, రాష్ట్ర నాయకులు మాడుగుల శ్రీనివాస్, బొప్ప నగేష్, తాళ్లపల్లి విజయ్, నరేష్, సిహెచ్ దివ్య, గౌరీ, చైతన్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర విభాగంలో జాతీయ స్థాయి సదస్సు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 13 జూన్ -** గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, హయత్‌నగర్ లో చరిత్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా. ఎన్. వెంకటేశ్వర్లు, ఒస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు:"ప్రాంతీయ చరిత్రల పటములు: శక్తి, గుర్తింపు, సంస్కృతి"లో సక్రియంగా పాల్గొన్నారు. డా. వెంకటేశ్వర్లు "హైదరాబాదు రాష్ట్రంలోని సామాజిక ఉద్యమాలలో భాగ్య రెడ్డి వర్మ గారి పాత్ర" అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ పత్రంలో భాగ్య రెడ్డి వర్మ గారి దళిత సాధికారతకు సంబంధించిన పోరాటం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన అపార కృషి మరియు హైదరాబాదు రాష్ట్రంలోని సామాజిక సవాళ్లపై ఆయన పాత్ర విశదీకరించబడింది. ఈ ప్రస్తావన విశిష్ట చరిత్ర శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు విద్యావేత్తలచే ఎంతో ఆహ్లాదకరంగా స్వీకరించబడింది. డా. వెంకటేశ్వర్లుకు వారి అసాధారణ విద్యా సేవలకు గుర్తింపుగా సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేయబడింది.



# పేదల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- 200 మంది లబ్ధిదారులైన ముస్లిం మైనారిటీలకు కుట్టు మిషన్ల పంపిణీ
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్‌పల్లి ,జూన్ 12, (నవభూమి ప్రతినిధి) :** పేదల సంక్షేమమే తమ పార్టీ ధ్యేయమని, వారి అభివృద్ధికి అండగా నిలుస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ తెలిపారు. గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని హైదర్ నగర్ లో ముస్లిం మైనారిటీ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్, దాదాపు 200 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఇంతమంది నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల్లో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అహర్నిశలు పనిచేస్తూ, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా సన్న బియ్యం, మూడు నెలల రేషన్‌ను ముందుగానే పంపిణీ చేయడం వంటి నిర్ణయాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని రమేష్ తెలిపారు. నన్ను టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీధర్ బాబు, నా రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ ప్రెసిడెంట్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బైక్ రేసింగ్‌లో తెలుగు తేజం

# డబుల్ చాంపియన్ సాయి దీప్



**కాలిఫోర్నియా 13 జూన్ (నవభూమి ):**కాలిఫోర్నియాలో సిఆర్ఎ 2025 రేసింగ్ సీజన్ ఉత్కంఠభరితంగా సాగుతున్న వేళ, తెలుగు యువ రేసర్ ఎం. సాయి దీప్ రెండు వర్గాల్లోనూ (400 జీటి, 400 సూపర్‌బైక్) అగ్రస్థానంలో దూసుకెళ్తున్నారు. ఎంఎస్డి రేసింగ్ (నార్త్ కాలిఫోర్నియా) తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సాయి దీప్ ఇప్పటికే ముగిసిన మూడు రౌండ్లలో అద్భుతమైన రేసింగ్ నైపుణ్యంతో మూడు వరుస పోడియం విజయాలు సాధించారు. చివరి దశ రేసు జూన్ 27-29 మధ్య బటన్‌విల్లో జరగనుండగా, డబుల్ టైటిల్‌కి ఆయన దూకుడు ఆశాజనకంగా నిలుస్తోంది.మహీ రేసింగ్ టీమ్ ఇండియా సహ వ్యవస్థాపకుడిగా సాయి దీప్ 2013లో ప్రపంచ చాంపియన్‌షిప్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2010లో మోటోజీపీ సపోర్ట్ రేసులో అర్హత పొందిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందిన ఆయన, మోటో అమెరికా, వరల్డ్ సూపర్ బైక్, ఫార్ములా 1, నాస్కార్ వంటి ప్రఖ్యాత రేసింగ్ ఈవెంట్లలో పాల్గొన్నారు.ఇంగ్లాండ్, కాలిఫోర్నియాలో శిక్షణ పొందిన ఈ రేసర్‌కి లగునా సెకా, విల్లో స్ప్రింగ్స్, థండర్ హిల్ వంటి టాప్ ట్రాక్‌లపై విశేష అనుభవం ఉంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల ప్రచారకుడిగా కూడా సాయి దీప్ చురుగ్గా వ్యవహరిస్తున్నారు. తిరుపతిలో జన్మించి, హైదరాబాద్, చెన్నైలో చదువుకున్న సాయి దీప్ భారత వీధుల్లో బైక్‌పై ప్రారంభమైన తన ప్రయాణాన్ని అంతర్జాతీయ రేసింగ్ వరల్డ్‌లో గొప్ప విజయాల్లోకి మలచుకున్నారు.

## ఐసీఐసీఐ బ్యాంక్,టాటా మెమోరియల్ సెంటర్

# సంయుక్తంగా ముందడుగు




**విశాఖపట్నం, 13, జూన్ (నవభూమి):** విశాఖపట్నంలోని హెూమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్బీసిహెచ్ఆర్సి)లో, పీడియాట్రిక్ మరియు రక్త క్యాన్సర్ చికిత్స కోసం నిర్మించే ప్రత్యేక బ్లాక్‌కు శంకుస్థాపన జరిగింది. టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసి)తో భాగస్వామ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 550 కోట్ల సహకారంతో ఈ ఆధునిక కేంద్రాన్ని స్థాపిస్తోంది.ఈ ఎనిమిది అంతస్తుల భవనం 3.9 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతుండగా, 215 పడకల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇందులో సిఏఆర్ -టీ సెల్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్, రేడియేషన్ థెరపీ, అత్యాధునిక ఇమేజింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన చికిత్సలు అందించనున్నారు.ప్రత్యేకంగా 14 బీఎంటీ గదులు, 14 ఐసీయూలు, 5 ఆపరేటింగ్ థియేటర్లు, 3 లీనియర్ యాక్సిలరేటర్లు (ఎల్ఏఎన్ ), ఎంఆర్ఐ, పిఈటీ -సిటీ స్కాన్లు, పరిశోధన ప్రయోగశాలలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ఏడాది 3,000 మందికిపైగా చిన్నారులకు మరియు వేలాది హెమటోలింఫాయిడ్ క్యాన్సర్ రోగులకు సేవలు అందనున్నాయి.2027 నాటికి పూర్తవనున్న ఈ బ్లాక్ తూర్పు భారతదేశంలోనే ఒక అత్యుత్తమ క్యాన్సర్ కేర్ కేంద్రంగా సేవలందించనుంది. ఐసిఐసిఐ ఫౌండేషన్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. టీఎంసి డైరెక్టర్లు, బ్యాంకు అధికారులు, ఇతర ప్రముఖుల సమక్షంలో శంకుస్థాపన జరిగింది.

## విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిగా నవీన్ మిత్తల్







**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 13:** విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియామకమైన నవీన్ మిత్తల్ శుక్రవారం ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం , విద్యుత్ శాఖమంత్రి భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణ కిశోర్

### 5న శ్రీనివాస్ కాలనీలో హెల్త్ క్యాంప్





**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)**నేషనల్ ఛాంపియన్ 23/05/2025 నుండి 26/05/2025 వరకు జరిగినటువంటి బాక్సింగ్ పోటీలలో ఇందిరమ్మ కాలనీ పేస్ 3 నివాసులు దస్తగిరి కవిత ల కుమారుడు కృష్ణ కిషోర్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది 28/5/25 రోజున బాబు జగ్జీవన్ రాయి భవన్లో సీఎం పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్శ్రీనివాస్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. దీనికి కె ఎస్ ఆర్ సానుకూలంగా స్పందించి మీకు ఎలాంటి పరిస్థితిలో అయినా నేను మీకు తోడుగాఉంటాను ఇంకా ఇలానే కష్టపడి మంచి స్థాయికి రావాలని కోరుకుంటున్నాను అని చెప్పి వారికి తగు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈరోజు వాసవి సేవక్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్శ్రీనివాస్రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి శ్రీనివాస్ నగర్ కాలనీ పార్కులో ఈ నేల15,న ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే హెల్త్ క్యాంపుకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి సేవక్ ప్రెసిడెంట్ అల్లాడి మహేష్, ఫౌండర్స్ వెంకటేష్,అనిల్ లింగాల గంగాధర్, శ్రీనివాసరాజు మీసాల రాజు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ సైకిల్‌ను నడిపిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్కేసర్ నవభూమి** నూతనంగా మార్కెట్ లో విడుదల అయిన బ్యాటరీ సైకిల్ ను నడిపిన మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు



# వేసవిలో శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

## ఎస్పిఆర్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్ సొంటి పున్నా రెడ్డి







**కుత్బుల్లాపూర్ – జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** వేసవి కాల ఉచిత శిక్షణ శిబిరం.ఎస్ పి ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 11 ఏళ్లుగా ఉచిత శిక్షణ శిబిరం వివిధ కోర్సులపై శిక్షణ ఏర్పాటుచేసిన ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి వేసవి కాలం సెలవుల్లో భాగంగా విద్యార్థుల యొక్క సమయం వృధా కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి ఏటా వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంది. గాజులరామారంలోని ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ 11వ సంవత్సరం ఉచిత శిక్షణ శిబిరానికి వేదిక అయింది. ఇందులో భాగంగా .విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, చేతి వ్రాత, కంప్యూటర్, కర్ర సాములపై120మందివిద్యార్థులకు ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులపై నైపుణ్యం కలిగిన వారిచే ప్రతిరోజు ఉచితంగా శిక్షణనిస్తూ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నరు.గాజుల రామారం ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1న వివిధ కోర్సులపై ప్రతీ యేట మాదిరిగానే ఈ సంవత్సరం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు.

# కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## జోనల్ కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవి

**ఉప్పల్–నవభూమి:**కుషాయిగూడలోని కూరగాయల మార్కెట్,కాంటాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో లింగోజీ గూడ,చెర్లపల్లి,కాప్రా,ఉప్పల్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖరరెడ్డి,బొంతు శ్రీదేవి,స్వర్ణ రాజు శివమణి,, రజిత పరమేశ్వర్ రెడ్డి, తదితరులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో పైకప్పు మరమ్మత్తు, పెయింటింగ్, అలాగే సిమెంట్ రోడ్డు పనులకు నిధులను కేటాయించాలని కోరారు.మార్కెట్‌లో వ్యాపారం చేసే వ్యాపారుల నుంచి నాకు అనేక వినతులు వచ్చాయని తెలిపారు.పైకప్పు పాడైంది, వర్షాకాలంలో నీరు కారుతుంది.మార్కెట్ నిర్మించినప్పుడు చేసిన పెయింటింగ్ కూడా పాడైంది. అదేవిధంగా,మార్కెట్‌లోని రోడ్లు చెడిపోవటం వల్ల వ్యాపారులకు, కొనుగోలు దారులకు అసౌకర్యం కలుగుతోంది.కూరగాయల మార్కెట్‌లో పైకప్పు మరమ్మత్తు, పెయింటింగ్,అలాగే సిమెంట్ రోడ్డు పనులకు తక్షణమే ఆమోదం తెలుపాలని కోరారు.



## ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి

◆ కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజస్టు కె. వెంకటేశ్వర్లు






**కూకట్‌పల్లి, జూన్ 13, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజస్టు కె. వెంకటేశ్వర్లు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలతో వన్డే వన్ డివిజన్ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ కూకట్ పల్లిలో ఉన్నటువంటి మూడు ఎంటమాలాజీ ఎఎల్‌ఓ యూనిట్ల సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయనతో పాటు ఏఈ తేజశ్రీ, సూపర్ వైజర్లు డి. నరసింహులు, సిహెచ్. నరేష్ స్వామి లు ఇంటింటికి వెళ్లి దోమల నివారణ కోసం పనిచేసే ఎఎల్‌ఓ టీం బృందాలను తనిఖీ చేశారు. జలవాయు విహార కాలనీ లోని దోమలు ఎక్కడ పెరుగుతాయి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఇంటి యజమానులకు వివరించారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలోని ప్రతి ఇంటింటికి యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరు కూడా మన ఇంటి పరిసరాలలో మన ఇంటి లోపట గాని మన ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకసారి తనిఖీ చేసుకోని నీటి నిల్వలు ఉన్న పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలన్నారు. వారం రోజుల కంటే ఎక్కువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టే ఆస్కారము ఉంటుందని, వారానికి ఒకసారి తనిఖీ చేసుకొని మరల నీటిని నింపుకోవాలని తెలియజేశారు. దోమ కాటు ద్వారా డెంగ్యూ ఫీవర్,మలేరియా, చికెన్ గునియా, బోధకాలు, మెదడు వ్యాపు, తదితర వ్యాధులు వస్తాయన్నారు. మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మన కాలనీలకు వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలవాయు విహార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యం

◆ కెపిహెచ్బి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



**కూకట్‌పల్లి, జూన్ 13 ( నవభూమి ప్రతినిధి) :** శంషాబాద్‌కు చెందిన యువతి తిరుపతి వెళ్తున్నా అని హాస్టల్ లో చెప్పి బయటకు వెళ్లిన ఆమె ఆపై తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వివరాల్లోకి వెళితే శంషాబాద్ లోని ఎయిర్‌పోర్ట్ కాలనీలో నివాసముండే కొయ్యడ ఆంజనేయులు కుమారుడు కె. సాయి సమృద్ధ్ ఈనెల 13న కెపిహెచ్బి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అక్క కొయ్యడ దీపిక (25) జూలై 1, 2024 నుండి కెపిహెచ్బి కాలనీ ఫేజ్ 1, రోడ్ నెం.2లోని వి ఆర్ ఉమెన్స్ పీజీ హాస్టల్లో ఉంటున్నట్టు తెలిపారు. జూన్ 12న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఆమెతో మాట్లాడినట్టు తెలిపారు. అదేరోజు సాయంత్రం 5:27 గంటలకు హాస్టల్ వంటమనిషికి తిరుపతి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లినప్పటికీ కుటుంబ సభ్యులకు మాత్రం ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్‌కి వెళ్లిపోయిందని తెలిపారు. అదృశ్యమైన సమయానికి ఆమె బ్లాక్ కలర్ టీషర్ట్, హూడీ, నీలిరంగు ట్రావెల్ బ్యాగ్, సూట్‌కేస్ ధరించి ఉన్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీపిక 5.3 అడుగుల ఎత్తు, తెలుపు రంగు చర్మం కలిగినవారని వివరించారు. ఈ నేపథ్యంలో కెపిహెచ్బి పోలీసులు మహిళా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అధికారిగా హెడ్ కానిస్టేబుల్ కె. బాబు రావు ఫోన్: 87125 67452 ఉన్నారు.

# 6న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమం



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూన్ 13 ::** ఈ నెల 16వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరగనున్న రైతునేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్లకు తెలిపారు. ప్రతినిధులను ఆహ్వానించి, ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆయన కోరారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 500 కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని విస్తరించి, ఈ నెల 16 నుండి అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ చెప్పారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతునేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్లను కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు.అంతకుముందు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, ఈ నెల 14న హైటెక్స్, హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీష్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమం సజావుగా జరగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిని రంగం నుండి అధిక సంఖ్యలో ప్రముఖులు వస్తున్నందున పార్కింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లను తీసుకున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి పేదవాడికి నాణ్యతమైనా విద్యను అందించాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల్లోప్రతి పేదవాడికి నాణ్యమైనవిద్య అందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం,అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ ఐలయ్య జగదీర్ గుట్టడివిజన్ శ్రీనివాస్ నగర్ లో మగ్దుద్దుమ్ నగర్ మండలప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులను కోరారుప్రభుత్వ పాఠశాలలు బాల బాలికల భవిష్యత్తును మారుస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లక్ష్యం ప్రతి పేదవాడికి విద్య అందాలని ఆయన ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి వందలాది మంది ఉపాధ్యాయులను నూతనంగా నియమించి ప్రతి పేదవాడికి విద్యను అందించాలని లక్ష్యంతో ముందు కొనసాగుతుందని జగదీర్ గుట్ట కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ స్కూల్ కమిటీ చైర్మన్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు యూనిఫాము మధ్యాహ్న భోజనం నాణ్యమైన ఉపాధ్యాయులు, కుటుంబాలకు భారం లేని విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్చాలని ప్రజలను కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కిషన్ మరియు మహిపాల్ కే చంద్రకళ గాయత్రి కే బెస్లి కే శైలజగాయత్రి కలిసి విద్యార్థులకు ఉచిత పుస్తకాలను యూనిఫాంలో అందజేశారు

## ప్రగతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**ఉప్పల్-నవభూమి:**ప్రగతి నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం,కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అక్షరాభ్యాసం నిర్వహించారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "ఎంతోమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాలను అధిరోహించారు.ప్రభుత్వ పాఠశాలలను చిన్నగా చూడకుండా,ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుకుంటున్నాను.ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి.ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్,డిగ్రీల్లో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్, ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మెంబర్ అంబటి భాగ్యలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన బండి రమేష్‌కి శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, జూన్ 13, (నవభూమి ప్రతినిధి ):** టీపీసీసీ ఉపాధ్యక్షుడు గా నియమితులైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని శుక్రవారం ఆంజనేయనగర్ కాలనిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూకట్పల్లి ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మాలతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు జగన్, పాషా, బాషీపాక యాదగిరి, రమేష్ పాటిల్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా హృదయవిదారకమైంది

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** అహ్మదాబాద్ లో నిన్న జరిగిన ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటన చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈ హృదయవిధారకర ఘటనలో 242 మంది ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికులకు మెడికల్ కాలేజ్ హాస్టల్ మెడికో విద్యార్థులకు బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తూ. వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు.

## ఏపీ మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఓసీ సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి



**కూకట్‌పల్లి, జూన్ 13 (నవభూమి ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఓ.సి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ఏపీ రాష్ట్ర కేబినెట్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...రెండు రాష్ట్రాలలో ఓ.సి వర్గాల అభివృద్ధికి పరస్పర సహకారం అవసరమని ఆయన సూచించారు. ఓ.సి వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్యా లోన్లు, వృత్తిపరమైన శిక్షణలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓ.సి వర్గాలకు తగిన స్థానం లభించేలా నూతన విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఓ.సి వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను గమనించి, వాటిపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కేంద్ర మంత్రులతో సమావేశం కావాలని యోచిస్తున్నట్లు కూడా భాస్కర్ రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఓ.సి వర్గాల మధ్య ఐక్యత, పరస్పర మద్దతుతో న్యాయబద్ధమైన హక్కుల సాధన సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే పర్సనల్ పిఏ భార్య ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** సూరారం పియస్ పరిధిలోని ప్రియాంక నగర్ లో ఓ గృహిణి ఆత్మహత్య.ప్రాథమిక దర్యాప్తు లో మృతురాలు రూప(35) గా గుర్తింపు మృతురాలు కంటోన్మెంట్ ఎమ్మెల్యే పర్సనల్ పి.ఏ దగ్గర విధులు నిర్వహించే జలంధర్ రెడ్డి భార్యగా గుర్తింపు. భర్త ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న సూరారం పోలీసులు.





# మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మనుచౌదరి



**మేడ్చల్ - (నవభూమి బ్యూరో)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి,కలెక్టర్కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, జిల్లారెవెన్యూ అధికారిణి,మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్గాబాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్టశ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులువేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు.

## డ్రైనేజీ నీటిని మాణిక్యరెడ్డి కాలనీలోకి కలపొద్దు

### గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**మేడ్చల్ -జూన్ 13:(నవభూమి ప్రతినిధి)**గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఊర్జిత 2 పక్కన ఉన్న అపార్ట్మెంట్ నుండి వచ్చే డ్రైనేజీ నీటిని మాణిక్య రెడ్డి కాలనీలోకి కలుపవద్దనికోరుతూఆకాలనీవాసులు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో లక్ష్మీ నగర్ కాలనీలోని ఇండ్ల డ్రైనేజీని కలిపారని, మళ్లీ మరో అపార్ట్మెంట్ నుండి వచ్చే డ్రైనేజ్ నీటిని మాణిక్య రెడ్డి కాలనీ కలపడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. అపార్ట్మెంట్ కు హెచ్ఎండిఏ అనుమతులు ఉన్నప్పుడు సెప్టిక్ ట్యాకును నిర్మించుకోవాలని, అలాకాకుండా



అపార్ట్మెంట్ డ్రైనేజీ నీటిని ఇతర కాలనీలకు పంపడం అన్యాయమని, అపార్ట్మెంట్ అనుమతులు తనిఖీ చేయకుండా అపార్ట్మెంట్ డ్రైనేజీ నీటిని మాణిక్య రెడ్డి కాలనీలో కలిపేందుకుపనులుచేపడుతున్నారని, మున్సిపాలిటీ నిధులను ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో వేసిన యూజీడి పైప్స్ చాలా చిన్నవి అని, రోడ్డు కూడా చిన్నది అని, ఇప్పటికే లక్ష్మీ నగర్ కాలనీ నుండి మురికి డ్రైనేజీ నీళ్లు వచ్చి చేరుతున్నాయని ఆరోపించారు. అపార్ట్మెంట్ నుండి వచ్చే ట్రైనింగ్ నీటి లైన్ ను పక్కనే లేఅవుట్ కు కలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తుంది




**కూకట్‌పల్లి, జూన్ 13 (నవభూమి ప్రతినిధి) :**కూకట్‌పల్లి ప్రాంతంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించటం గర్వకారణమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లులు మాల్ ప్రాంగణంలో ఈ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తోందని, యువతలో ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తూ ముందడుగు వేస్తోందని తెలిపారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికి తోడుగా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బండి రమేష్ వివరించారు. ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన లులు గ్రూప్ యాజమాన్యాన్ని, యూఐసీ నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోటీల్లో పాల్గొంటున్న బాక్సర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్, రీజినల్ మేనేజర్ మహమ్మద్ షరీఫ్, లులు మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసిన మెట్టు బాల్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** ఎంపిపిఎస్ రాజీవ్ గృహకల్ప పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్టు బాల్రెడ్డి మాజీ కౌన్సిలర్ 9వ వార్డు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు సరిత, జంగారెడ్డి, సరిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు చాలా మెరుగుపడ్డాయని..మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వం ఉచిత యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్యఅందించబడుతుంది. కావున గ్రామస్తులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని శ్రీ బాల్ రెడ్డి గారు కోరారు. పాఠశాల సంఖ్యకు అనుగుణంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఒక విద్యా వాలంటీర్ను నా సొంత ఖర్చులతో ఇస్తున్నానని శ్రీ బాల్ రెడ్డి తెలియజేశారు. పాఠశాల తరపునుండి ఉపాధ్యాయులు శ్రీ మెట్టు బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మ్యాట్రిక్స్ పరిశ్రమలో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో 11 ఓట్ల మెజార్టీతో బిఎంఎస్ విజయం



**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవభూమి ప్రతినిధి)** ఖాజీ పల్లిలోని మ్యాజిక్ పరిశ్రమ లో మొత్తం ఓట్లు 109 ఓట్లు.కాగా,బిఎంసిఎంఎస్ కు 60 ఓట్లు.ఏఐటియుసి, టిఆర్ఎస్ హెచ్ఎంఎస్ యూనియన్స్ అలయన్స్ కు 49 ఓట్లు.అధ్యక్షులుగా సుంకరి మల్లేషం కి శుభాకాంక్షలు, గెలవటానికి కృషి చేసిన కంపెనీ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన మేడ్చెల్ జిల్లా బి జే పి అధ్యక్షుడు మాల్లారె డ్డి మాజీ కౌన్సిలర్ పీసరి బాలామణి కృష్ణారెడ్డి తెలంగాణ ప్రాంత బియంఎస్ కార్యదర్శి వి రమేష్ తదితరులు.

# ఎంపీ వద్దిరాజు హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో సరస్వతమ్మకు పరామర్శ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 13:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంకు చెందిన సుంకర సరస్వతమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని చిరంజీవి తల్లి సరస్వతమ్మ మోకాలు శస్త్రచికిత్స చేయించుకుని కిమ్స్ ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఎంపీ వద్దిరాజు శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి సరస్వతమ్మను పరామర్శించి, అందుతున్న వైద్య సేవల గురించి చిరంజీవిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.



# విమాన ప్రమాద సంఘటన కలిచివేసింది

## విమాన ప్రమాద ఘటన మృతులకు ప్రగాఢ సంతాపం

## ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి



**ఉప్పల్ -నవభూమి:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని, విమాన ప్రమాద ఘటన మృతులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం %ూ×%-171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందనీ,ఈ ఘటనలో సిబ్బందితో సహా 242 మందితో ప్రయాణిస్తున్న ఈ విమానం విమానాశ్రయ సమీపంలో ఉన్న వైద్య కళాశాల హాస్టల్ భవనంలోకి దూసుకెళ్లి కూలిపోయిందని, బిల్డింగ్ లో ఉన్న డాక్టర్లు కూడా చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.ఈ ప్యాసింజర్ విమానం భారత్ లోని అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిందని సాంకేతిక కారణాలవల్ల ఈ సంఘటన జరిగి ఉండవచ్చని ఇంత పెద్ద ఘటన జరగడం భారతదేశాన్ని కాకుండా యావత్తు ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృత్యువుపాలు కావడం ప్రజలు అందరినీ కంటతడి పెట్టిస్తుందని పేర్కొన్నారు.ఈ విమాన ప్రమాద ఘటనపై ఏఐవైఎఫ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నదని వారు తెలిపారు.ఈ ఘటనపై నిర్దిష్టమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఐఏఎస్ శిక్షణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 13:** తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు - 2026 కొరకు తెలంగాణా రాష్ట్ర ఎస్.టి., ఎస్.సి., బి.సి. అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్సియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణా రాష్ట్ర ఎస్.టి., ఎస్.సి., బి.సి. .అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలు మించరాదు. అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లో లాగిన్ అయ్యి తేది: 14.06.2025 నుండి 04.07.2025 వరకు ఆన్ లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆన్ లైన్ అప్లికేషన్ సూచనలు %http://study-circle.cgg.gov.in http://twd.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో కలవు. మరిన్ని వివరాలకు ఫోన్ 6281766534 నంబరును అన్ని పని దినాలలో ఉదయం గం. 10:30 నుండి సాయంత్రం గం. 5:00 లోపు సంప్రదించ గలరు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రం మల్సూర్. సీఎం టిఆర్ మల్సూర్

**హైదరాబాద్ నవభూమి ప్రతిది జూన్ 13:** కొత్తగా సీఎం సీపీఆర్వోగా నియమితులైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టిఆర్ మల్సూర్.



# అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు కన్నీటి నివాళి


## టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

## సహాయక చర్యలు వేగవంతం చేయాలని బండి రమేష్ డిమాండ్



**కూకట్‌పల్లి,జూన్13,(నవభూమిప్రతినిధి):** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో బుధవారం చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఘటన మనసు కలచివేసిందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఒక ప్రయివేట్ ఎయిర్‌లైన్స్ విమానం అహ్మదాబాద్ సిటీలోని మెడికో హాస్టల్ భవనంపై కూలిపోవడంతో, దాదాపు 265 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ తరహా విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణంగా న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం సత్వర సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్, వైమానిక దళాలతో కలసి సహాయక బృందాలు అత్యంత వేగంగా రంగంలోకి దిగాలని రమేష్ గారు డిమాండ్ చేశారు.

# ఎయిరిండియా ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ - జూన్ 13:(నవ భూమి ప్రతినిధి)** గుజరాత్‌లో నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాదం తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురిచేసిందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళు తున్న విమానం టేకాఫ్ అయిన కొద్ది సమయానికే అకస్మాత్తుగా జనావాసాలపై కూలిన ఘటనలో విమాన ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మరణించడంఅత్యంతబాధకరం.ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్నిఅందించాలి.ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.



# అహ్మదాబాద్ విమాన ప్రమాదం మృతులకు కాంగ్రెస్ క్యాండిల్ ర్యాలీతో నివాళి

### కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించిన బండి రమేష్






**కూకట్‌పల్లి, జూన్ 13, (నవభూమి ప్రతినిధి) :** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి స్మరణార్థం కూకట్పల్లి నియోజకవర్గంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని మృతులకు నివాళులు అర్పించారు. విమాన ప్రమాదం నేషనల్ వైడ్ శోకాన్ని కలిగించిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నివాళి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. మౌనంగా నడిచి మృత్యువాతపడ్డ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పెండింగ్ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు సీపీఎం నేతలు, రైతుల వినతి



**ఇబ్రహీంపట్నం, జూన్ 3 (నవభూమి ప్రతినిధి):** యాచారం మండల పరిధిలో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రాహ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు, రైతులు శుక్రవారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ యాచారం రెవెన్యూ పరిధిలో నెలకొన్న భూదాన్, గైరాన్, పోరంబోకు అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కబ్జాలో ఉన్న అసైన్మెంట్ భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములకు విముక్తి కల్పించాలని, విరాసత్, కొనుగోలు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తెలుగమల్ల యాదగిరి, రైతులు దేవరకొండ జంగయ్య, బెల్లి అబ్బయ్య, మస్కు వెంకటయ్య, బెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి
- స్థానికులకు సీజనల్ వ్యాధులపై అవగాహన



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ వీధుల్లో ఆరోగ్యం పరిశుభ్రత అంశాలపై మున్సిపల్ ఆరోగ్య శాఖల అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ నిర్మల రెడ్డి ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాల సమయంలో వ్యాపించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డెంగ్యూ మలేరియా వ్యాధులకు దూరంగా ఉండాలంటే దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ నరసిములు, మున్సిపల్ అధికారులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతులకు

# బీజేపీ నేతల నివాళి



**ఇబ్రహీంపట్నం, జూన్ 3 (నవభూమి ప్రతినిధి):** అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన పోటీలకు భారతీయ జనతా పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూర్ చౌరస్తా సాగర్ రహదారిపై బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానితో పాటు ఇతర మృతులకు నివాళులు అర్పించారు. విమాన ప్రమాదం బాధాకరమని నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పొట్టి రాములు, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పండాల లక్ష్మీపతి గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు కొత్త వెంకటేష్, నాయకులు కొత్త కృష్ణ, మదుపోజు నరేందర్ చారి, గుత్తా శేఖర్ రెడ్డి, ముద్దం భరత్, వెంకటరెడ్డి, వాలకొండ రవిచంద్ర, కొత్త కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ

**ఇబ్రహీంపట్నం, జూన్ 3 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తాను నూతనంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ తనను పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తానని అన్నారు. తన పదవికి సహకరించినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించినట్లు ఆయన వివరించారు. మంత్రిని కలిసిన వారిలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముచర్ల వెంకటేష్, యాదవ్, చిత్తపుర్ మాజీ సర్పంచ్ జిలమోని సత్తయ్య ముదిరాజ్, తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తల కృషికి తగిన గుర్తింపు ఉంటుంది

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్**

**కూకట్‌పల్లి, జూన్ 13 (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించేందుకు పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ తెలిపారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో కూడిన ఇందిరమ్మ కమిటీలను ఆయన నేతృత్వంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పనిచేసిన ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. త్వరలో డివిజన్, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కమిటీల్లో సీనియార్టీతో పాటు సిన్సియార్టీకి ప్రాధాన్యతనిచ్చి పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ అవకాశాలు వస్తాయి, ఎవరూ నిరుత్సాహపడకండని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అదేవిధంగా ఈ సమావేశంలో గురువారం జరిగిన విమాన ప్రమాదంలో మృతిచెందినవారికి మౌనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్టీ కార్యకర్త బాబ్జికి సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ.1.75 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏబీ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కుక్కల రమేష్ పాల్గొన్నారు.

